# Nānudi

Vol: 1 Issue:2 February 2024

## SOCIAL WELFARE RESIDENTIAL GOVERNMENT DEGREE COLLEGE[G], Kanchikacherla



It gives me an immense pleasure to present the various academic and co-curricular activities held in our college during the month of February 2024

**Dr V Neeraja, M.A, M.Sc, Ph.D**

**PRINCIPAL**

## OUR VISION

**To create holistic education which provides a congenial atmosphere for socially, economically backward girl students to excel academically and empower the young aspirants**

## ACADEMIC ACTIVITIES FEBURUARY 2024


| SNO | ACTIVITY | PAGE No |
|---|---|---|
| 1 | Staff Achievements | 1 |
| 2 | News from Departments | 3 |
| 3 | Press Clippings | 21 |
| 4 | Upcoming Events | 25 |




## STAFF ACHIEVEMENTS



SVEEP

CERTIFICATE

Voters' pledge

This is to certify that T Naga Lakshmi has taken Voters' Pledge (online) to uphold the democratic traditions of our country and the dignity of free, fair and peaceful elections, and to vote in every election fearlessly and without being influenced by considerations of religion, race, caste, community, language or any inducement.

15-02-2024

( Secretary )
SVEEP
Election Commission of India

My Vote, My Duty

Dr P. Dhanalakshmi Attended BOS meeting on 16.02.2024






Y.V.N.R GOVERNMENT DEGREE COLLEGE
KAIKALURU, ELURU DIST., A.P – 521333.
AFFILIATED TO KRISHNA UNIVERSITY
NAAC GRADE "A" [CGPA 3.13],
ISO CERTIFICATION 9001: 2015.

Certificate of Participation

A two-day International Webinar
on
Research Methodology in Environmental Sciences

*Organized by*
Departments of Chemistry, Physics, Zoology, & Botany

*in Association with*
Internal Quality Assurance Cell (IQAC)

This is to Certify that

Modugu Aruna
Lecturer in Physics
SWR Govt.Degree College(G),KANCHIKACHERLA

has participated in International Webinar on Research Methodology in Environmental Sciences - from 30-01-2024 to 31-01-2024.


Dr. R. Jalababu
IQAC COORDINATOR

Y.V.N.R. GDC, KAIKALURU

Dr. B. Raghunatha Reddy
PRINCIPAL





Dr K Sudharani, Lec. In Commerce Attended BOS meeting on 20.02.2024



**Department News**

## VIRTUAL INTERNSHIP ONLINE PROGRAM ON 05.02.2024




SWRGDC(G),Kanchikacherla the principal & staff members attended to LONGTERM virtual internship online program on 05.02.2024

## Interaction program with HR manager on 06.02.2024



SWRGDC(g),kanchikacherla the students participated in interaction program with HR manager PAN India spectrum talent management on 06.02.2024 for semester internship.

# CERVICAL CANCER AWARENESS ON 6th Feburuary , 2024









SWRGDC(G),Kanchikacherla WEC and NSS Unit organized awareness program on CERVICAL CANCER , all the girls students participated in AWARENESS program with DR.G.Hima bindhu form MANVI Hospital on 06.02.2024

LVPE-- L V Prasad Eye Hospital,Tadigadapa 07.02.2024








SWRGDC(g),kanchikacherla Dr Y Sumithra, Lec. In English and students extend their services in recording bucks in LVPE as their community service on 07.02.2024

Industrial Visit to Spectra Foods and Beverages,(Kwality Icecreams) on 07.02.2024








SWRGDC[G], Faculty and students of Dept of Commerce, Visit to Spectra Foods and Beverages,(Kwality Icecreams) industry Tadigadapa, Vijayawada on 07-02-2024

## Parents Meeting on 07.02.2024



SWRGDC[G], Kanchikacherla , staff conducted Parent teachers meet about internship on 7th February,2024

## Visited for college shifting process on 08.02.2024






SWRGDC[G], Kanchikacherla , Dr.Neeraja ,Principal Visited SGS College Jaggaiah Peta for college shifting process on 08.02.2024

Meeting with CCE sir on 08.02.2024




08.02.2024 మాధ్యాహ్నం గం.3.00 నుంచి సిసిఇ వారు నిర్వహించిన ఎల్ ఎం ఎస్ గురించిన సమావేశానికి తెలుగు ఎన్ ఆర్ సి సమన్వయకర్తగా హాజరయ్యా రు.

Receiving of De-Worming Tablets on 09.02.2024



Dr.Neeraja Principal receiving the deworming tablets from health worker on 09.02.2024

Hr interaction with students on 12.02.2024





SWRGDC[G], kanchikacherla, Spectrum talent management HR interaction with students on Semester internship oppurtunities on 12.02.2024

Interaction program with DR.Suma Bindhu on 14.02.2024









SWRGDC[G], Kanchikacherla conducted Health and hygiene guest lecture to students and staff organized by WEC and NSS unit. DR Suma Bindu, Manvi hospitals invited as chief guest on 14.02.2024

# Guest Lecture on Indian Space Research Rocket on 15.02.2024







Guest Lecture on Indian Space Research Rocket by Sri.Yalla Siva Prasad garu and organized by Dept.of Physics on 15th February,2024.


## Extended services on 15.02.2024






SWRGDC[G], Kanchikacherla Students extend their help by reading bums in Lvpe digital library on 15.02.2024

## EDX meeting ON 16TH February,2024








Smt Lavanya AL and Dr T Nagalakshmi Attended EDX meeting with CCE sir on 16.02.2024

Faculty Form Presentation on 19.02.2024




Faculty forum -presentation on Chat GPT by Dr T NAGA LAKSHMI on 19.02.2024

Training activity on 19.02.2024




Training activity on I-Map app to all the staff members by Dr T. NagaLakshmi, Lec. In Computer Science on 19.02.2024

Certificate Course on 19.02.2024







SWRGDC[G] ,kanchikacherla , started certificate course on ice making from 19.02.2024 to the students by Jan sikshan sansthan .

Mother Tongue  Day on 20.02.2024







SWRGDC[G] ,kanchikacherla , conducted international mother tongue day celebration on 20.02.2024. Dr K Suresh Kumar, In-Charge Dept. of Telugu, GDC Repalle, Bapatla Dist. Participated as Chief Guest And delivered a lecture on Maathrubaashaa Vaishishtyam- Shastreeya avagaahana.

Guest Lecture on Investor awareness program  on 20.02.2024




SWRGDC[G] ,kanchikacherla , Dept. of Commerce conducted  Investor Awareness program by Dr Achuta Rama Kishore Oleti, SEBI Smart Organization on 20.02.2024

Field Visit to BSc Students on  20.02.2024





SWRGDC[G] ,kanchikacherla , Sri M Aruna, Dept of Physics and Sri P N V Prasada Rao, dept of Mathematics organized Field visit to APCOST exhibition 27.02.2024 with BSc Students and also SRR& CVr Govt. Degree College

Attended Free medical camp organized by AP Govt. on 28.02.2024



SWRGDC[G] ,kanchikacherla , students attended free medical camp conducted by AP Govt on 28.02.2024

# National Science day on 28.02.2024







SWRGDC[G] ,kanchikacherla , Dept. of Science celebrated national Science day on 28.02.2024. Dr J Nageswara Rao garu participated as chief guest and delivered speech on sciences in our daily life

Snacks distribution on 29.02.2024



Snacks provided by Mr and Mrs M Prasad, Machavaram on the occassion of their grand daughter 's birthday. On 29.02.2024 to all the students

# Press Clippings

## సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన




మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, మహిళా సాధికార విభాగం ఆధ్వర్యాన సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జీ హిమబిందు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సర్వైకల్ క్యాన్సర్ అనేది గర్భాశయంలోని కణాలకి వచ్చే ఒక రకమైన క్యాన్సర్ అని అన్నారు. లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్ హ్యూమన్ పాపిల్లోమా వైరస్(హెచ్‌పీవీ)కి సంబంధించిన వివిధ జాతులు సర్వైకల్ క్యాన్సర్‌కు కారణమవుతాయన్నారు. స్క్రీనింగ్ టెస్ట్, హెచ్‌పీవీ ఇన్ఫెక్షన్ నుంచి రక్షించే వ్యాక్సిన్‌ని తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చునని తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నీరజ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ ఏ లావణ్య, అధ్యాపకులు పీ ధనలక్ష్మి, కే సుధారాణి, పీ సత్యవాణి, డీ నాగలక్ష్మి, సుమిత్ర పాల్గొన్నారు.

07/02/2024 | Vijayawada(Vijayawada Central) | Page : 11
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన

మాచవరం, న్యూస్‌టుడే : మాచవరంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్, మహిళా ఎంపవర్‌మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యురాలు జి.హిమబిందు.. వ్యాధి గురించి వివరించారు. లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య చికిత్స తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ వి.నీరజ, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి ఎ.లావణ్య, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ పి.ధనలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

Date : 07/02/2024
EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR )
PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## గురుకుల కళాశాల విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ



ఏకరూప దుస్తులు అందుకున్న వారితో ప్రిన్సిపల్ వి.నీరజ, అధ్యాపకులు

మాచవరం, న్యూస్‌టుడే : మాచవరం ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల (బాలికల)లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు మంగళవారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశామని ప్రిన్సిపల్ వి.నీరజ తెలిపారు. అధ్యాపక సిబ్బంది సౌజన్యంతో సమకూర్చిన ఏకరూప దుస్తులను కళాశాలలో బీకాం, బీఎస్సీ చదువుతున్న 71 మంది విద్యార్థినులకు చున్నీతో సహా రెండు జతల దుస్తులు అందజేశారు. ప్రిన్సిపల్, అధ్యాపకులకు విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.బాలకృష్ణ, నాక్ సమన్వయకర్త అరుణ, అధ్యాపకులు ధనలక్ష్మి, సుధారాణి, సత్యవాణి, సుమిత్ర, లావణ్య ప్రసాదరావు, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

Date : 14/02/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 07

సాక్షి

## గురుకుల కళాశాల విద్యార్థినులకు యూనిఫాం పంపిణీ



యూనిఫాంలు అందుకున్న విద్యార్థినులతో ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ

మధురానగర్(విజయవాడసెంట్రల్): సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న బీకాం, బీఎస్సీ విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది సహకారంతో యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ మాట్లాడుతూ తమ కళాశాల సిబ్బంది సహకారంతో మొత్తం 71 మంది విద్యార్థినులకు చున్నీలతో సహా రెండు జతల యూనిఫాంను ఉచితంగా అందజేసినట్లు తెలియజేశారు. పేద విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్నారని, వారికి యూనిఫాం ఖర్చు భారం కాకూడదనే సదుద్దేశంతో తామే సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ, అధ్యాపకులు అరుణ, ధనలక్ష్మి, సుధారాణి, సత్యవాణి, సుమిత్ర, లావణ్య, ప్రసాదరావు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

14/02/2024 | Vijayawada(Vijayawada Central) | Page : 11
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## చర్మ సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై కార్యశాల




డాక్టర్ కె.సుమబిందుకి పుష్పగుచ్ఛం అందిస్తున్న విద్యార్థినులు, అధ్యాపకులు. చిత్రంలో ప్రిన్సిపల్ నీరజ తదితరులు

**మాచవరం, న్యూస్‌టుడే :** మాచవరం ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళలు)లో బుధవారం చర్మసంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై కార్యశాల నిర్వహించినట్లు ప్రిన్సిపల్ వి.నీరజ తెలిపారు. కళాశాల నాక్, ఎన్‌ఎస్‌ఎస్, మహిళా సాధికార విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యశాలకు డాక్టర్ కె.సుమబిందు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థినుల వసతి గృహాల్లో సాధారణంగా ఎదురయ్యే చర్మసమస్యలు, వాటి పరిష్కారాలను వివరించడంతో పాటు విద్యార్థినుల సందేహాలను నివృత్తి చేశారు. అవసరమైన విద్యార్థినులకు మాత్రలు, ఆయింట్‌మెంట్లు అందించారు. కార్యక్రమంలో నాక్ సమన్వయకర్త అరుణ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారిణి లావణ్య, మహిళా సాధికార విభాగం సమన్వయకర్త ధనలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ కె.బాలకృష్ణ, అధ్యాపకులు సత్యవాణి, ప్రసాదరావు, నాగలక్ష్మి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

(c) eenadu

Date : 15/02/2024 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI NTR ) PageNo : 07

సాక్షి

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

**మధురానగర్(విజయవాడసెంట్రల్):** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని, రోజుకు రెండు సార్లు స్నానం చేయాలని ప్రముఖ చర్మ సౌందర్య చికిత్స నిపుణులు డాక్టర్ కె.సుమబిందు తెలిపారు. మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని గురుకుల సాంఘిక సంక్షేమ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం చర్మసంరక్షణ – వ్యక్తిగత పరిశుభ్రతపై అవవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుమబిందు ముఖ్య అతిథిగా పాల్గొని చర్మ సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థినులకు వసతిగృహాల్లో సాధారణంగా ఎదురయ్యే చర్మసమస్యలు, వాటి పరిష్కారాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. అధ్యాపకులు అరుణ, లావణ్య, ధనలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డాక్టర్ సుమబిందు

15/02/2024 | Vijayawada(Vijayawada Central) | Page : 11
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## అంతరిక్ష విశేషాలపై అవగాహన

**మాచవరం, న్యూస్‌టుడే :** స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళల)లో రాకెట్లు, భారతీయ అంతరిక్ష పరిశోధనలపై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. విశ్రాంత శాస్త్రవేత్త యాళ్ల శివప్రసాదు.. ఉపగ్రహాలు, ఉపగ్రహ నౌకలు, తయారీ, పనితీరు, శాస్త్రవేత్తల విజయాలను ఆసక్తికరంగా వివరించారు. వాహకనౌకల తయారీలో దేశం సాధించిన పురోగతిని తెలియజేశారు. మహిళా శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు. వివేకానంద, అబ్దుల్ కలాం వంటి మహనీయుల స్ఫూర్తితో చదువుకోవాలని, ఎంచుకున్న రంగాల్లో ఉన్నత స్థాయికి చేరి దేశసేవ చేయాలని కోరారు. విద్యార్థినుల సందేహాలను నివృత్తి చేశారు. ప్రిన్సిపల్ వి.నీరజ మాట్లాడుతూ.. శాస్త్రవేత్తల కృషితో భారత్ ఎన్నో విజయాలు సాధించిందని ప్రశంసించారు. న్యాక్, భౌతికశాస్త్ర విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 16/02/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 07

సాక్షి

## అంతరిక్ష పరిశోధనలపై అవగాహన



**మధురానగర్(విజయవాడ సెంట్రల్):** భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్తల కృషి వల్ల మనదేశం ఎన్నో విజయాలు సాధించిందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రిటైర్డ్ శాస్త్రవేత్త యాళ్ల శివప్రసాద్ అన్నారు. మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో గురువారం రాకెట్లు, భారతీయ అంతరిక్ష పరిశోధనపై అతిథి ఉపన్యాస కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉపగ్రహాలు, ఉపగ్రహనౌకలు, వాటి తయారీ, పనితీరు, అంతరిక్షరంగంలో భారతీయ శాస్త్రవేత్తల విజయాలను ఆసక్తికరంగా నమూనాలు, పటాల సాయంతో వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ మాట్లాడుతూ విద్యార్థులలో అవగాహన పెంపొందించేందుకు అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశామన్నారు.

16/02/2024 | Andhra Pradesh (Andhra Pradesh Main ) | Page : 11
Source : https://epaper.sakshi.com/

**సాక్షి**

## మాతృభాష అమృత తుల్యం

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాతృభాష అమృత తుల్యం అని రెపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగ అధ్యక్షుడు డాక్టర్ కట్టెపోగు సురేశ్‌కుమార్ అన్నారు. మాచవరం సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకుని ఆయన మాతృభాష వైశిష్ట్యం–శాస్త్రీయ అవగాహన' అనే అంశంపై ఉపన్యసించారు. మాతృభాషను మనం అభివృద్ధి చేసుకోకపోతే భాషలతో ముడిపడి ఉన్న సంస్కృతి ఉనికికే ప్రమాదమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ నీరజ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

21/02/2024 | Vijayawada(Vijayawada Central) | Page : 9
Source : https://epaper.sakshi.com/

**ఈనాడు**
epaper.eenadu.net

## తెలుగు అధ్యాపకుడికి అభినందన

**మాచవరం, న్యూస్‌టుడే :** స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళ) తెలుగు అధ్యాపకుడు కానుకొల్లు బాలకృష్ణను కళాశాలలో గురువారం పలువురు అధ్యాపకులు అభినందించారని ప్రిన్సిపల్ వి.నీరజ తెలిపారు. ఈ నెల 21న రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ వారు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బాలకృష్ణ తెలుగు భాషా సాహిత్య సేవలకు గుర్తింపుగా అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఉపకులపతి పి.రాజశేఖర్ తదితరులు సత్కరించి జ్ఞాపిక బహూకరించారని పేర్కొన్నారు. ఆయన్ని గురువారం కళాశాలలో అధ్యాపకులు అభినందించారు.

Date : 23/02/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 07

**సాక్షి**

## గురుకుల కళాశాలలో సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభం

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో గురువారం జనశిక్షణ సంస్థాన్ సౌజన్యంతో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ మాట్లాడుతూ.. తాము జనశిక్షణ సంస్థాన్ సహకారంతో ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న గృహావసర వస్తువులు, ఐస్‌క్రీమ్‌ల తయారీలో విద్యార్థినులకు శిక్షణ నిమిత్తం సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించామన్నారు. విద్యార్థినులు అందరూ డిగ్రీతో పాటుగా ఆర్థిక స్వావలంబనను కలిగించే నైపుణ్యాలను విధిగా పెంచుకోవాలని సూచించారు. అనంతరం శిక్షకులు రమేష్ ఐస్‌క్రీమ్ తయారీ, గృహావసర వస్తువుల తయారీ విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుధారాణి, సుమిత్ర, సత్యవాణి, బాలకృష్ణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



**గృహావసర వస్తువుల తయారీని వివరిస్తున్న రమేష్**

23/02/2024 | Vijayawada(Vijayawada Central) | Page : 3
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

**మాచవరం, న్యూస్‌టుడే :** స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళల)లో జనశిక్షణ సంస్థాన్ వారి సౌజన్యంతో గృహావసర వస్తువుల తయారీ, ఐస్ క్రీముల తయారీలో విద్యార్థినులకు సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించామని గురువారం కళాశాల ప్రిన్సిపల్ వి.నీరజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులందరూ డిగ్రీతో పాటుగా వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. కళాశాల న్యాక్, వాణిజ్యశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కోర్సు నిర్వహిస్తున్నట్లు శిక్షకుడు రమేష్ తెలిపారు. అధ్యాపకులు సుధారాణి, సుమిత్ర, సత్యవాణి, ప్రసాదరావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

Date : 23/02/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## గురుకుల కళాశాల విద్యార్థినులకు బహుమతులు

**మాచవరం, న్యూస్‌టుడే:** స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు బహుమతులు గెలుపొందారని ప్రిన్సిపల్ వి.నీరజ తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా నగరంలోని పీబీ సిద్ధార్థ కళాశాల తెలుగు విభాగం నిర్వహించిన పద్య పఠన పోటీలో మాధురి ద్వితీయ బహుమతి కైవసం చేసుకుందని చెప్పారు. మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 'లహరి' పేరుతో నిర్వహించిన బృందగాన పోటీల్లో మాధురి, వెంకాయమ్మ, చిన్నిబాయి, సీతామహాలక్ష్మి ద్వితీయ బహుమతి, వక్తృత్వ పోటీలో వెంకాయమ్మ ద్వితీయ బహుమతి సొంతం చేసుకున్నట్లు వివరించారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థినులను అధ్యాపకులు బాలకృష్ణ, అరుణ, ధనలక్ష్మి, సుమిత్ర, ప్రసాదరావు, సత్యవాణి, తదితరులు అభినందించారు.



ప్రతిభ చూపిన బాలికలతో ప్రిన్సిపల్ నీరజ, అధ్యాపకులు

(c) eenadu

Date : 24/02/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 07

సాక్షి

## గురుకుల కళాశాలలో సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభం

**మధురానగర్(విజయవాడసెంట్రల్):** మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో గురువారం జనశిక్షణ సంస్థాన్ సౌజన్యంతో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ మాట్లాడుతూ.. తాము జనశిక్షణ సంస్థాన్ సహకారంతో ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న గృహావసర వస్తువులు, ఐస్‌క్రీమ్‌ల తయారీలో విద్యార్థినులకు శిక్షణ నిమిత్తం సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించామన్నారు. విద్యార్థినులు అందరూ డిగ్రీతో పాటుగా ఆర్థిక స్వావలంబనను కలిగించే నైపుణ్యాలను విధిగా పెంచుకోవాలని సూచించారు. అనంతరం శిక్షకులు రమేష్ ఐస్‌క్రీమ్ తయారీ, గృహావసర వస్తువుల తయారీ విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుధారాణి, సుమిత్ర, సత్యవాణి, బాలకృష్ణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



గృహావసర వస్తువుల తయారీని వివరిస్తున్న రమేష్

23/02/2024 | Vijayawada(Vijayawada Central) | Page : 3
Source : https://epaper.sakshi.com/

సాక్షి

## విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**మధురానగర్(విజయవాడసెంట్రల్):** విద్యార్థులు కాలానుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ అన్నారు. కళాశాల విద్యార్థినులు ఇటీవల మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధార్థ కళాశాలలో నిర్వహించిన సాహిత్య, సాంస్కృతిక అంశాల్లో సత్తాచాటి బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో విద్యార్థినులను ప్రిన్సిపాల్ డాక్టర్ నీరజ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే బాలకృష్ణ, అధ్యాపకులు అభినందించారు. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ నీరజ

24/02/2024 | Vijayawada(Vijayawada Central) | Page : 3
Source : https://epaper.sakshi.com/

## Upcoming Events

- To improve the students for participating in outside events
- To Encourage the students to participate in placements




**Co-ordinator:Dr V Neeraja,Principal**

**Prepared by: T Naga Lakshmi, Lecturer,Dept of Computer Science**

**Student members**

**B Sc:** V.Manognya